## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం


ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 249 | మంగళవారం, ఏప్రిల్ 8, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## అక్కడ ఆయన కొట్టిన దెబ్బకు ఇక్కడ మన రొయ్య ఎగిరిపోయింది: చంద్రబాబు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించిన నేపథ్యంలో, ఆక్వా రంగం సంక్షోభంలో చిక్కుకుంది. ట్రంప్ టారిఫ్ పెంపు ప్రకంపనలు ఏపీలోనూ వినిపిస్తున్నాయి. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు. "ఇవాళ అమెరికాను చూస్తే అతలాకుతలం అయిపోయింది. అక్కడ ఆయన కొట్టిన దెబ్బకు ఇక్కడ మన రొయ్యంతా ఎగిరిపోయింది. నాకేం సంబంధం అనుకుంటే ఎలా? యాక్షన్ కు రియాక్షన్స్ ఉంటాయి. ఇప్పుడు ఏం చేయాలో నాకే అర్థం కావడంలేదు. అందుకే ఈ రోజు మధ్యాహ్నం మీటింగ్ పెట్టుకున్నాం. దీనిపై రివ్యూ చేస్తున్నాను. ఒక నిర్ణయంతో ప్రపంచం అంతా కూడా ప్రభావితమైంది. ట్రంప్ నిర్ణయంతో అమెరికన్లకు లాభమా, నష్టమా అంటే.... అక్కడ కూడా 2 వేల ప్రాంతాల్లో నిరసనలు జరుగుతున్నాయి. అమెరికాలో ఈ స్థాయిలో నిరసనలు జరగడం నేను ఎప్పుడూ వినలేదు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## అరకు అద్భుతమైన ప్రాంతం... దీన్ని ఉపయోగించుకోవాలి: పవన్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరకు అభివృద్ధికి నడుం బిగించారు. పవన్ ఇవాళ అల్లూరి జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడవి తల్లిని నమ్ముకుంటే అన్నం పెడుతుందని, నీడనిస్తుందని అన్నారు. అరకు ఒక అద్భుతమైన ప్రాంతమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన ప్రజల జీవనశైలిని మెరుగుపరచాలని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి నిధులు కావాలని కోరితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి రూ.49 కోట్లు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రహదారులకు రూ.92 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేసిందని పవన్ కళ్యాణ్ తెలిపారు.





## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు

తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి

కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

2లో



2లో

## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు

సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



2లో

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె

టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు

# మార్కెట్లో మండే మంటలు

భారీగా నష్టపోయిన సూచీలు

సెన్సెక్స్ 3వేలు... నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం



**దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. భారతీయ బెంచ్ మార్క్ ఈక్విటీ సూచీలు కౌంటర్లలో విస్తృత స్థాయి అమ్మకాలతో వరుసగా మూడో సెషన్ లో తీవ్ర నష్టాల్లో స్థిరపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 2226.79 పాయింట్లు (2.95 శాతం) క్షీణించి 73,137.90 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 కూడా 742.85 పాయింట్లు (3.24 శాతం) నష్టంతో 22,161.60 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ లోని మొత్తం 30 షేర్లు నష్టాల్లోనే స్థిరపడగా టాటా స్టీల్ అత్యధికంగా 7.16 శాతం నష్టపోయింది.**

ముంబై,ఏప్రిల్7 : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

(మిగతా 2వ పేజీలో)



## ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్

హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి

టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు



# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

## కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్

### హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

### పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి

### టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ



హైదరాబాద్,ఏప్రిల్ 7 : కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

హైదరాబాద్, ఏప్రిల్7 : భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహెూత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహెూత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.



## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,ఏప్రిల్7 : కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవ తితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొం డేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండి పడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు.

# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

### మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె

### టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్ 7 : ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఏసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్ లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

# సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

### సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్7(ఆర్ఎన్ఎ): ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ-, హాస్పిటాలిటీ-, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.

# తెలంగాణలో వచ్చే 3 రోజులు వర్షాలు!

హైదరాబాద్: దక్షిణ మధ్య బంగాళాఖాతాంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వచ్చే మూడు రోజుల పాటు తెలంగాణలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. తూర్పు బీహార్ నుంచి ఈశాన్య జార?ండ్, చత్తీస్‌గఢ్ మీదుగా ఉత్తర తెలంగాణ వరకూ ఉపరితల ద్రోణి కొనసాగుతుంది. ఫలితంగా వచ్చే మూడు రోజులు వర్షాలు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్ నగరంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారింది. నగరంలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు పడ్డాయి. ఈరోజు(సోమవారం) హైదరాబాద్ తో పాటు మహబూర్ నగర్, మేడ్చల్, మల్కాజగిరి, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాల నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

### మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

హైదరాబాద్, ఏప్రిల్7 : తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

# మార్కెట్లో మండే మంటలు

ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్‌ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్‌ఈలో 2289 షేర్లు గోద్రెజ్ కన్జ్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

# యూపీలో ఏం జరుగుతోంది?

### ::: సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: ఉత్తర్ ప్రదేశ్ పోలీసుల తీరుపై దేశ అత్యున్నత న్యాయం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సివిల్ కేసుల్ని క్రిమినల్ కేసులుగా నమోదు చేయడంపై సుప్రీంకోర్టు మండిపడింది. యూపీలో చట్టాన్ని అతిక్రమించే చర్యలే ప్రతిరోజూ కనిపిస్తున్నాయంటూ ఘాటుగా వ్యాఖ్యానించింది. ఓ వ్యక్తి తాను తిరిగి తీసుకున్న నగదును ఇవ్వకపోవడంతో అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు యూపీ పోలీసులు. ఈ కేసులో సుప్రీంకోర్టులో విచారణకు రావడంతో అసలు యూపీలో ఏం జరుగుతుందని సూటిగా ప్రశ్నించింది సీజేఐ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం. 'ఇదొక సివిల్ కేసు.. దీన్ని క్రిమినల్ కేసు కింద ఎందుకు ఫైల్ చేశారు. యూపీ పోలీసుల తీరు ఎంతమాత్రం సహేతుకం కాదు. సివిల్ నేపథ్యం ఉన్న కేసుల్ని క్రిమినల్ కేసుగా ఎందుకు మార్చి రాశారు. చట్ట ప్రకారం ఇది సరైనది కాదు. ఒక మనిషి దగ్గర తీసుకున్న డబ్బును తీసుకున్న వ్యక్తి తిరిగి ఇవ్వలేని పక్షంలో అది క్రిమినల్ కేసులోకి రాదు యూపీలో ప్రతీరోజూ చాలా వరకూ ఈ తరహా కేసులే కనిపిస్తున్నాయి. సివిల్ కేసుల్ని తీసుకొచ్చి క్రిమినల్ కేసుల కింద ఎలా ఫైల్ చేస్తారు. ఇది కంప్లీట్ గా చట్టాన్ని అతిక్రమించడమే' అని ధర్మాసనం చురకలు అంటించింది.

# గ్యాస్ సిలిండర్‌కు 50 పెంపు



న్యూఢిల్లీ,ఏప్రిల్ 7 : పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్ధిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం. న్యూస్





## బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.07)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురైన గడ్డమీది స్వామికి ముఖ్యమంత్రి సహాయ నిది నుండి ఆర్థిక సహాయం కోసం మాజీ సర్పంచ్ గోద శ్రీనివాస్ గౌడ్,ఓబీసీ జిల్లా చైర్మన్ గోద రాహుల్ గౌడ్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సిపారస్ చేయడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి అరవై వేల రూపాయలు చెక్కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందజేశారు.అట్టి చెక్కును గడ్డమీది స్వామికి అందచేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గోద నితిన్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు గోద శ్రవణ్, గోద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## రేకుల షెడ్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ







జన సముద్రం న్యూస్

కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 కూకట్పల్లి పరిధిలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం యొక్క అనుబంధాలయమైన శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం ముందు భాగమున రేకుల షెడ్డు ను సోమవారం నాడు శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఎమ్మెల్యే మరియు ఎం ఎల్ సి నవీన్ రావు ప్రారంభోత్సవం చేసినారు ఈ యొక్క రేకుల షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం నందు కురుమయ్య కొండలరావుగొట్టుముక్కల వెంగళరావు కురుమయ్య నర్సింగ్ రావు , వడ్డేపల్లి రాజేశ్వరరావు జూపల్లి సత్యనారాయణ రావు కార్పొరేటర్ మరియు ఇతర గ్రామ పెద్దలు, మాజీ దేవస్థాన చైర్మన్లు, భక్తులు అందరూ పాల్గొన్నారు శ్రీ దాసాంజ నేయ స్వామి వారి ఆశీస్సులు కృపా కటాక్షములు పొందినారు





## గవర్నర్ గారికి స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి తుమ్మల, స్థానిక ఎమ్మెల్యే తెల్లం.

జనసముద్ర న్యూస్ ఏప్రియల్ 7 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

భద్రాచలం శ్రీరాముని మహా పట్టాభిషేకానికి ముఖ్య అతిథిగా భద్రాచలం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ కు ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.



## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.07)

జనసముద్రం న్యూస్ ఆలేరు పట్టణంలో రైల్వే అండర్ పాస్ వద్ద బీటీ రోడ్డు పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్డు వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు వద్ద గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిలిచిపోయిన అండర్ పాస్ బ్రిడ్జి పనులను ప్రారంభించి ఈ ప్రజాప్రభుత్వంలో పూర్తి చేశామన్నారు.దానితో పాటు బీటీ రోడ్డు పనులను కూడా ప్రారంభించారని తెలిపారు.

# దక్షిణ అయోధ్య భద్రాద్రిలో ఘనంగా జరిగినసీతారాముల పట్టాభిషేకం.

### భక్తుల జే జే ధ్వనాల మధ్య కన్నుల పండుగగా జరిగిన సీతారాముల మకుట ధారణ.

జనసముద్రం న్యూస్ ఏప్రియల్ 7 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం రాష్ట్ర గవర్నర్ జిష్ట్ దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరు కావడంతో జిల్లా అధికారులు దేవస్థానం వారు శ్రీసీతారాముల పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్.స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామ నవమి రవి వారం నాడు దంపతులైన సీతారా ములకు దశమి సోమవారం పట్టాభిషేకం జరుగుతుం డడం తో దివ్య క్షేత్రం భద్రాద్రిలో మిన్నంటిన భక్తుల సంబరాలు శ్రీసీతా రామనామ స్మరణలు. ప్రజలను కన్న బిడ్డల వలె చూసుకునే సీతారాములు పట్టాభిషిక్తులు కానుండడంతో తక్కువేమీ మనకు రాము డొక్క డుండు వరకు'అంటూ భక్తులు చేసిన శ్రీరామ నామ స్మరణలతో భక్తులు ఆనంద పరవశు లయ్యారు. అర్చకుల వేద మంత్రోచ్చారణతో మిథిలా ప్రాంగణం పులకించింది.దక్షిణ అయోధ్యపురి భద్రగిరి భక్తులతో అలరారింది. శ్రీరామ పట్టాభిషేకం వేడుక నేత్రపర్వంగా సాగింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ ఈ వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన వేడుకలైన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం తదితర మహోత్సవాలకు హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకంతో వెనుదిరిగింది వైభవంగా శ్రీరామ పట్టాభిషేకంలి : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో మిథిలా ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకం వేడుక భక్తులను అలరించింది. తొలుత రామాలయం భద్రుని మండపంలో అర్చక స్వాములు పవిత్ర గోదావరి జలాలతోస్వామివారి పాదుకలకు అభిషేకం



జరిపారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకొచ్చారు. భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు ,భక్తుల కోలాటంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఊరేగింపుగా మిథిలా ప్రాంగణముకు తీసుకొచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారిని వేంచే ఇంపపజేశారు. అర్చక స్వాములు తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. స్వామివారికి పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింప చేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు .ఋగ్వేదము యజుర్వేదం,సామవేదం,ఆదరణ వేదం,విష్ణు పురాణం, తదితర పారాయణములు కూడా గావించారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ చేశారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ గావించారు. ఏకాదశ శ్లోకాలను పట్టించి స్వామివారికి హార తులు ఇచ్చారు. అర్చక స్వాములు భక్తులచే పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులపై అర్చక స్వాములు పుణ్య నదీ జలాలను చల్లారు.



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పట్టాభిషేక మహోత్సవాన్ని ఆధ్య%శీ%తం తిలకించారు. తొలుత రామాలయంను గవర్నర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేవాదాయ కమిషనర్ శ్రీధరన్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి, స్థానిక అధికార, అనధికారులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య వేడుకలైన శ్రీ సీతారాముల వారి కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకంకు దేశ నలుమూలల నుంచి హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకాలతో వెనను దిరిగింది. ఈ వేడుకల విజయవంతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రామాలయం ఈవో కీలక భూమిక పోషించారని భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలి

### ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.07)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండల వ్యాప్తంగా ఉన్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి,ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 259 లోని 331 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు,భూమిలేని పేదలందరికీ సాగు భూమిని పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున ముత్తిరెడ్డిగూడెం సిపిఎం గ్రామ శాఖ సమావేశం శాఖ సభ్యురాలు కొండ హైమావతి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పేదలు దళితులు,గిరిజనులు,వెనకబడ్డ తరగతులకు చెందిన ప్రజలు ఆర్థికంగా,సామాజికంగా ముందుకు పోవాలంటే భూమి కీలకమని అన్నారు.భూమి ఉన్న ప్రతి కుటుంబం చాలా గౌరవంగా జీవిస్తున్నారని,ఆపద కాలంలో కూడా అన్ని విధాలా ఉపయోగపడుతుంది అన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ సెంటు భూమిలేని పేదలు,దళితులు,గిరిజనులు రాష్ట్రవ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమంది ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు.గత కొంతకాలంగా ఫామ్ హౌజ్ ల పేరుతో,వ్యవసాయ క్షేత్రాల పేరుతో,తోటల పేరుతో,పరిశ్రమల పేరుతో వందలాది ఎకరాల భూమిని కొంతమంది దక్కించుకుంటున్నారని అన్నారు.ఆనాడు సీలింగ్ చట్టం తెచ్చి ఒక్కొక్కరికి తాను తన కుటుంబం దున్నుకొని జీవించడానికి సరిపడ భూమి ఉండాలని చెప్తే ఈనాడు ఈ పాలకులు కొత్త కొత్త జీవోలతో మళ్లీ నయా భూస్వాములను సృష్టిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సెంటు భూమిలేని పేదలు పెద్ద ఎత్తున ఉన్నారని వారందరికీ 259 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భూమిలేని పేదలకు ఎర్రజెండాలు పాతి పంపిణీ చేస్తామని నర్సింహ హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్,కొండమడుగు నాగమణి,శాఖా కార్యదర్శి కూకుట్ల కృష్ణ,శాఖ సభ్యులు కొండ లక్ష్మయ్య,కాసారం మల్లయ్య,కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మాదారం గ్రామంతో విడదీయరాని అనుబంధం ఉంది

### -బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.07)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మండలం మాదారం గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల బహుమతుల ప్రదానోత్సవం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జగ్గయ్య యాదవ్,సి ఐ పరుశురాంతో కలిసి ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మాట్లాడిన సుదర్శన్ రెడ్డి కష్టపడి పనిచేస్తూ జీవితంలో ఎదగాలని పోరాటం చేసే మాదారం గ్రామం ఆదర్శనీయం.చెడు వ్యసనాలకు దూరంగా గొప్ప పరిణతిని ప్రదర్శించే మాదారం గ్రామం.పెద్ద ఎత్తున బలహీన వర్గాల ప్రజలున్న మాదారం గ్రామం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.చరిత్రలో మనకంటూ కొన్ని పేజీలు ఉండాలి,పదవతరగతి కూడా పూర్తి చేయని సచిన్ టెండూల్కర్ ప్రపంచ క్రికెట్ చరిత్రలో అగ్ర క్రికెటర్.మహిళలు ఎందులో కూడా తక్కువ కాదు అని నిరూపిస్తూ అంతరిక్షయానంలో కల్పనా చావ్లా మొదలుకొని అంకుశాపూర్ లాంటి గ్రామం నుండి ప్రపంచ 7 ఎత్తైన శిఖరాలను అదిరోహిస్తున్న పడమటి అన్వితా రెడ్డి లాంటి వారు యువతకు ఆదర్శం అని అన్నారు.మనిషి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.భూసేకరణలో మాదారం గ్రామంలో భూములు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం పోరాటం చేసి ఇప్పించగలిగాను అన్నారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో తన ప్రాణాలను లెక్కచేయకుండా వారిని కంటికి రెప్పలా కాపాడుకున్నానని అన్నారు.అన్ని మౌలికసదుపాయల కల్పనకు అన్ని రకాలుగా సహాయం చేయగలిగానని,విద్యా,మరియు క్రీడల్లో ఉన్నత స్థానాలకు చేరుకునేలా ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎమ్యెలె కసిరెడ్డి నారయణ రెడ్డి

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్. కర్కల్ పహాడ్ గ్రామానికి చెందిన ఎమ్యెలె అనుచరుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సిలివేరు శ్రీను.గత నెలరోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు సోమవారం ఉదయం శ్రీను భార్యను పిల్లలను ఎమ్యెలే .ఇంటికి పిలిపించుకుని మీకు మేము పార్టీ అండగా ఉంటమని. ఎవ్వరు అదర్యపడొద్దు అని భరోసా ఇచ్చి అపద్ధర్మం కింద . 200,000 లక్షల రూపాయలు .ఆర్థిక సహాయం అందించారు . తన పిల్లల మంచి భవిష్యత్తు పై చదువులకోసం సహాకారం చేస్తా అన్నారు శ్రీను తనకోసం చాలా కష్టపడి పనిచేశాడు అని గుర్తుకు చేసుకుంటూ ఇలాంటి సంఘటనలు దురదృష్టకరం అని కుటుంబ సభ్యులను ఓదార్చూ భరోసానిచ్చారు .అని తెలిపారు





## పదోన్నతి పొందినవారికి సన్మానం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పరశు రాములు, రవీందర్లు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందారు. చొప్పదండి సిఐ ప్రకాష్‌గౌడ్ మరియు చొప్పదండి ఎస్ఐ సురేందర్ చేతుల మీదుగా పదోన్నతి తీసుకోని పరశురాములు మెదక్ జిల్లాకి, రవీందర్ కామారెడ్డి జిల్లాకి పదోన్నతి పై బధిలి అయ్యారు. పదోన్నతి పొందిన ఇరువురిని సిఐ మరియు ఎస్ఐ, సిబ్బంధి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భవదినోత్సవం

జనసముద్రం ప్రతినిధి శ్రీనివాస్. ఆమనగల్ మున్సిపాలిటీ సాకిబండ తండలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగిందిభారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఈరోజు ఉదయం 197. బూత్ కార్యకర్తలతో కలిసి, ఆమనగల్ మున్సిపాలిటీ మూడవ వార్డు సాకిబండ తండా లో బిజెపి పతాక ఆవిష్కరణ చేసిన బూత్ అధ్యక్షుడు బాలు నాయక్ వారితో పాటు ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నాగర్ కర్నూలు జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ గిరిజన మోర్చా నాయకులు నరేంద్ర రాథోడ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జంతుక జానయ్య,మణిపాల్ నాయక్, నరేష్ నాయక్, దేవేందర్, వినోద్, ఎస్ గోపాల్, శ్రీను నాయక్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు..



## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల సంచుల పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.07) జనసముద్రం న్యూస్ ఆత్మకూరు (యం) మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే సంతలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో ప్లాస్టిక్ నివారణ లక్ష్యంతో ముందు వెళ్తున్నట్లు సోమవారం రోజున ఆత్మకూరు మండలంలో దాదాపుగా 250 మందికి నిత్యవసర సరుకులు వాడుకునే జ్యూట్ సంచులను పంపిణీ చేశారు.అనంతరం గ్రామస్తులు, మహిళలు, యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ హరిదీప్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,ఆత్మకూరు బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,కదిరె నవీన్,కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పంజాల రాజు,కట్టెకోల నర్సింహ,బండ కృష్ణ యాదవ్,కూరెళ్ళ వినయ్,మాద మచ్చగిరి గౌడ్,మాద నరేష్ గౌడ్,మహ్మద్ యూనుస్,ఎలిమినేటి మచ్చగిరి,కొమరాజుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## శిలఫలకం ధ్వంసపై ఖండించిన అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ నాయుకులు

జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట నియోజవర్గం ములకలపల్లి మండలం తాళ్లపాయ మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 2023 అక్టోబర్ 5 నాటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆవిష్కరించిన శిలఫలకాని దండగులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై అశ్వారావుపేట మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం అనేది ఎవరికి శాశ్వతం కాదని.. శిలాఫలకాని ధ్వంసం చేశారు. గాని ఆనాటి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు.. ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని తెలిపారు. మరల ఎలాంటివి భవిష్యత్తులో జరిగితే భారీగాతగిన మూల్యం చెల్లించుకోవలసి వచ్చింది ఘాటుగా విమర్శించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ప్రకాష్ మాస్టర్. మోహన్ రెడ్డి. టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ. శ్రీరామ్ మూర్తి. రమేష్. అమీర్ యువజన విభాగం అధ్యక్షుడు.మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి పుస్తె మెట్టల బహూకరణ

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7

మహాబూబాబాద్ పట్టణ పరిధిలో సేవా రంగంలో ముందుండే ఆర్యవైశ్యులు జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు వేమిశెట్టి చంద్రయ్య దంపతులు పేద ఆర్యవైశ్య కుటుంబం పై దాతృత్వం చూపారు వివరాల్లోకి వెళితే నరసింహుల పేట మండలం రామన్నగూడెం చెందిన ప్రతాపని రమేష్ దంపతుల కుమార్తె వివాహం మరికొద్ది రోజుల్లో నిర్వహిస్తుండగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా వివాహ మహోత్సవానికి కనీస ఖర్చులు లేక కొట్టుమిట్టాడుతున్న సమయంలో జిల్లా కేంద్రానికి చెందిన వేమిశెట్టి చంద్రయ్యకు మహబూబాబాద్ ఆర్యవైశ్య సంఘం ద్వారా విషయాన్ని తెలియపరచగా వెంటనే సాను కూలంగా స్పందించి బంగారు పూస్తె మెట్టెలు (విలువ 30,000) వివాహానికి సంబంధించిన నూతన పట్టు వస్త్రాలు అందించి ధాత్రుత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమం మాను కోటలోని తన గృహంలో ఆర్యవైశ్య సంఘ బాధ్యులు నాళ్ల లక్ష్మీనరసింహారావు, బోనగిరి గిరిదర్ గుప్తా, జంగాల సదాశివుడు మాశెట్టి రవికుమార్ గుంటూరు మురళి కొత్త సోమన్న పాల్గొనగా తమ కుటుంబం పై కరుణాకటాక్షాలు చూపించిన వేమిశెట్టి చంద్రయ్యకు ప్రతాపని రమేష్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేసారు

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

### -దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.07)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని సోమవారం రోజున రిటైర్మెంట్ ఆయాలకు రిటర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అంగన్వాడీ టీచర్లు,ఆయాలు తమ సమస్యలు పరిష్కరించాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని టీచర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు ఐదు లక్షలు,ఆయాలకు రెండు లక్షల చొప్పున ఇవ్వాలని అనేక పోరాటాలు చేయడం జరిగిందని,సమ్మె సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అంగన్వాడి టీచర్లు,ఆయాల సమస్యలు పరిష్కరించలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం చేస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లిస్తామని చెప్పింది.అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయి చెప్పిన మాట నేటికీ అమలు చేయలేదని,జిల్లాలో సుమారుగా వందమంది టీచర్లు,ఆయాలు,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు రిటైర్మెంట్ అయి సంవత్సరం కావస్తున్న నేటికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేదని,ఏళ్ల తరబడిగా గ్రామాల్లో పట్టణాల్లో చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడంలో గర్భిణీ స్త్రీలకు,ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల ఫుడ్స్ అందజేయడంతో పాటు ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో ప్రముఖ పాత్ర పోషించిన



అంగన్వాడి టీచర్ల పట్ల,ఆయాల పట్ల నిర్లక్ష్యం ఎందుకని వారు అన్నారు వెంటనే రిటైర్మెంట్ టీచర్లకు,ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని లేదంటే పోరాటాలకు సిద్ధమవుతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వర్ రమాకుమారి,నాయకులు చంద్రకళ,లలిత,లక్ష్మీ,టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### యువత పట్ల సమ్మి గౌడ్ సహాయ సహకారాలు ఆదర్శనీయం - డివైఎఫ్ఐ యువజన సంఘం

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 7 మహాబూబబాద్ జిల్లాకేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో సోమవారం డి వై ఎఫ్ ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానాలని ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో పాల్గొనాలని పలికారు. అంతేకాదు క్రీడలతోనే ఉజ్వలమైన భవిష్యత్ ను పొందుతారని అన్నారు. క్రీడల వల్ల మానసికంగా ఉల్లాసంగా ఉండడమే కాకుండా మానసిక శారీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చని, అదేవిధంగా డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘం వారు మాట్లాడుతూ క్రీడలు నిర్వహించాలని ఆలోచనతో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ వద్దకు వెళ్లి విషయం తెలిపిన వెంటనే వారు సానుకూలంగా స్పందించి యువత చెడు దారి పట్టుతున్న ఈ రోజుల్లో మీలో ఇలాంటి ఆలోచనలు రావడం గర్వించదగ్గ విషయమని మీరు ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా చేస్తున్న మీ కార్యక్రమాలకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని మాకు భరోసా కల్పించి మమ్మల్ని ముందుకు నడిచేలా ప్రోత్సహించి ప్రథమ బహుమతిగా రూ.10,116 లు అందజేస్తూ ఎలాంటి సహాయ సహకారాలు



కావాలన్నా అండగా ఉంటానని భరోసా కల్పించి మా ఆహ్వానం మేరకు విచ్చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిగా డి.ఈ విజయ్ రూ. 5,015 రూపాయలను అందిస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, కొండేటి కళాధర్, గొడిషాల వెంకన్న, రాచర్ల రాములు, గొర్రె వెంకన్న గౌడ్, కాలేరు వెంకన్న, కందుకూరి దాస్, తీగల సునీత, మేన్పు పద్మ, వల్లాలరాజేందర్, వల్లాల శ్రవణ్, అనిల్, శాల్వా సుమన్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉస్మానియా అరుణతార యువ మేధావి

### కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి..

### పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు.

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 7 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను ఏప్రిల్ 10 నుండి 14 వరకు జయప్రదం చేయాలని గోడ పోస్టులను ఆవిష్కరించడం జరిగింది...ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు మాధారపు నాగరాజు పాల్గొని మాట్లాడుతూ. కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో మన్మోద బాబాజాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉద్యమించాలని వారు అన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ విద్య కషాయికరణ పూర్తిస్థాయిలో అమలు చేస్తూ.. విద్య రోజు రోజుకి దిగజారుస్తుంది. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ గుజరాత్ రాష్ట్రం సహా కర్ణాటక లోను పాఠ్యాంశాల్లో సనాతన ధర్మం, రామాయణం మహాభారతలను చేర్చారు మోడీ హిందూ మతతత్వ పాదాలను వాదనలకు సరిపోయేలా చరిత్ర రాజకీయ సామాజిక శాస్త్రాలు విభాగంలో మార్పులు చేశారు. కుల విపక్ష దళిత ఉద్యమకారులను కవులను రచయితలను మత సామరస్యం వంటి అంశాలను పాఠ్యపుస్తకాలు నుంచి తొలగించారు. ఎన్ ఈ పి -2020 అమలు చేయడం ద్వారా 2026 సంవత్సరంలో కల్లా దేశంలో జి డి పి లో విద్య రంగానికి కేటాయింపులు ఆరు శాతానికి పెంచడం దీని ప్రధానమైన లక్ష్యమని కేంద్రం ప్రకటిస్తుంది. కానీ రాష్ట్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించే పరిస్థితి లేదు.ఎం సి ఈ ఆర్ టి కి సూచించిన రిపోర్ట్ లో 2023లో దేశవ్యాప్తంగా నాలుగు వేల పాఠశాలను విలినమయ్యాయి. మహారాష్ట్రలో పాఠశాలలు వీలైనం దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు పైన ప్రభావం చూపించింది. 45 కేంద్ర విశ్వవిద్యాలయం లో 33% ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐటిడిలో 40% ఐ ఐ ఎం లలో 31.6% ఖాళీగా ఉన్నాయి పాఠశాలకు విద్యకు మొత్తం బడ్జెట్లో 2025లో ఒకటి




పాయింట్ 53% అంటే దాదాపు సగానికి పైగా పడిపోయాయి. ఉన్నతవిద్యకు మొత్తం బడ్జెట్లో కేటాయింపులు తక్కువ శాతానికి తగ్గించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యు జి సి ముసాయిద 2025 ను ప్రవేశపెట్టి విశ్వవిద్యాలయాల వీసీల నియామకాలను కేంద్ర ప్రభుత్వ చెప్పుచేతల్లో తీసుకోవాలని ప్రయత్నిస్తుంది. పారిశ్రామికవేత్తలు, ప్రైవేటు కార్పొరేట్ కం పెనీ లకు ప్రభుత్వ విద్య లయాలను అప్పజెప్పే ప్రయత్నం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. విద్యలో మత ఉన్మాద భావజాలను జొప్పించే విధంగా బిజెపి ముమ్మర ప్రయత్నాలు చేస్తుంది. ఈ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామిక విలువలను కాపాడుకునే విధంగా ఉద్యమించాల్సిన అవసరం విద్యార్థుల మీద ఉందని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు ఫీజు రీయిం బర్స్ విడుదల చేయకుండా విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో విద్యారంగ సమస్యల మీద పిడిఎస్యు అనేక పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. పై సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విద్యార్థులు జిల్లా కోశాధికారి మునగాల మహేష్ కుమార్, జిల్లా నాయకులు విజయ్, సుస్మత్, విప్లవ్, వినయ్, జస్వంత్ పాల్గొన్నారు.



## పినపాక మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు.

జన సముద్రం న్యూస్, పినపాక, ఏప్రిల్ 7.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని దుగినేపల్లి,జానంపేట, వెంకట్రావుపేట,రావిగూడెం,చింతలబయ్యారం, గోపాలరావుపేట,తొగ్గూడెం వివిధ గ్రామాల్లో మండల అధ్యక్షుడు ధూళిపుడి శివప్రసాద్ ఆద్యర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటు న్నామని, ఎన్నో వడిదుడుకులు ఎదుర్కుంటూ దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చి,అన్ని రాష్ట్రాలలో విజయ కేతనం ఎగరవేస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఈ పార్టీలో మనమందరం పనిచేస్తున్నందుకు గర్వపడుతూ పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొనగంటి రామకృష్ణ,మండల నాయకులు పొనగంటి సతీష్,గంప చంద్రకుమారి,యాగమాటి గంగాధర్ రెడ్డి మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ సభ్యులపై తప్పుడు ప్రచారం చేస్తున్న ఇంద్రారెడ్డిని సుమన్ రెడ్డిని క్లబ్ నుంచి తొలగించడం జరిగింది.

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో వసూళ్ల దందాకు పాల్పడుతున్న ఇంద్రారెడ్డి. ప్రెస్ క్లబ్ సభ్యులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడు. దొంగే దొంగలు అనటం విడ్డూరంగా ఉంది రాత్రి పగలు అని తేడా లేకుండా వసూళ్ల దందాకు పాల్పడుతూ అక్రమ దందాలు చేస్తున్నాడు ఎందుకు ఇలా చేస్తున్నావ్ అని మందలించినందుకు మీకు క్లబ్ కి ఎటువంటి సంబంధం లేదని కొన్ని రోజులు క్లబ్ నాదని ప్రచారం చేసుకున్నాడు. ఈరోజు నుంచి ప్రెస్ క్లబ్ కు ఇంద్రారెడ్డికి ఎటువంటి సంబంధం లేదు క్లబ్ పేరు చెప్పుకుంటూ బయ్యారం మండలంలోని అధికారులను వ్యాపారస్తులను ప్రజలను బెదిరింపులకు గురి చేస్తున్నాడు క్లబ్ సభ్యులందరినీ అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నాడు. అందువల్ల ఈరోజు క్లబ్ సభ్యులు ఏక అభిప్రాయాన్ని తీసుకోవడం జరిగింది. ఇలా ప్రవర్తిస్తున్న ఇంద్ర రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతో మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు క్లబ్ నుండి తొలగించడం జరిగింది. రిజిస్ట్రేషన్ క్లబ్ నెంబర్ 348/ 2021 కు ఇంద్రారెడ్డికి ఎటువంటి సంబంధం లేదు బయ్యారం మండలంలోని అధికారులు వ్యాపారవేత్తలు మండల ప్రజలు రాజకీయ నాయకులు గమనించగలరు.






# ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన జడ్జీలు"

## సురేష్, సీనియర్ సివిల్ జడ్జి తిరుపతి,

## అదనపు జూనియర్ సివిల్ జడ్జి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 7 మహబూబాబాద్ జిల్లా లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఏరియా ప్రభుత్వ వైద్యశాలను సురేష్, సీనియర్ సివిల్ జడ్జ్ మరియు సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహబూబాబాద్ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి సందర్శించారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జడ్జి మాట్లాడుతూ వైద్యశాలలో ఉన్న అన్ని అధునాతనమైన పరికరాలను మరియు సౌకర్యాలను రోగులు ఉపయోగించుకోవాలని సూచించారు వైద్యశాలలోని ప్రతి వార్డును సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు అదేవిదంగా రోగుల బాగోగులను, వారికి అందే వైద్యం, మందులు, ఆహారం మొదలైన సౌకర్యాల గురించి సవివరంగా తెలుసుకొని రోగులు తమ తమ పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని ఆ పరిశుభ్రతే సగం రోగాలను తగ్గిస్తుందని, స్వయంగా శుభ్రతను పాటించే విధంగా వారిని ప్రోత్సహించాలని, వైద్యాధికారులకు సూచించెను. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ జగదీశ్వరరావు, మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరిండెంట్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



# సిఎస్ఆర్ నిధులు

# ఎగ్గొడుతున్న ఎంఎస్ఎన్ పై చర్యలు తీసుకోవాలి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్. 07)జనసముద్రం న్యూస్ బీబీనగర్ ఎంఎస్ఎన్ ఆర్గానిక్ ప్రైవేట్ లిమిటెడ్ బీబీనగర్ సిఎస్ఆర్ కింద బీబీనగర్ అభివృద్ధికి కేటాయించవలసిన నిధులు జమ చేయడం లేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీబీనగర్ గ్రామపంచాయతీ సెక్రటరీకి ఎండి.జాకీరుద్దీన్ ని ఆర్టిఐ కింద వివరాలు అడగడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ మాట్లాడుతూ ఎంఎస్ఎన్ కంపెనీ వెదజల్లుతున్న ఘాటైన వాసనతో కూడిన కాలుష్యం వల్ల బీబీనగర్ ప్రజలు అనారోగ్యాన్ని గురవుతున్నారని వారు అన్నారు.కంపెనీ పక్కనే ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు.రోగాలు గ్రామస్తులకు లాభాలు కంపెనీకి అన్న చందంగా కంపెనీ వ్యవహారం ఉన్నదని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ కింద బీబీనగర్ గ్రామపంచాయతీకి రావలసిన నిధులు జమ చేయకుండా కంపెనీ యాజమాన్యం తప్పించుకు తిరుగుతుందని వారు ఆరోపించారు.దీని వివరాలను తెలుసుకోవడానికి సోమ వారం రోజున గ్రామపంచాయతీ సెక్రటరీకి ఆర్టిఐ ద్వారా వివరాలు కోరడం జరిగిందని వారన్నారు.కంపెనీ కాలుష్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వంపై పోరాడుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల వెంకట కిషన్ రావు,నాయకులు పంజాల ఈశ్వర్ గౌడ్,ఎండి కుతుబుద్దీన్,ముత్తోజు అశోక్ చారి,మర్రి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో మహాత్మ

## జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ కరపత్ర ఆవిష్కరణ

జనసముద్రం న్యూస్ ( కరీంనగర్ ప్రతినిధి) (హుజురాబాద్)బీ

ఈరోజు హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్పలపల్లి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణ మూర్తి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి ఉత్సవ కరపత్రము ఆవిష్కరించడమైనది ఈ సందర్భంగా జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అగ్రవర్ణాల నుండి ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని తన జీవితాన్ని ధారబోసి ప్రతిఘటించిన పోరాటయోధుడు అణగారిన వర్గాల గుండెల్లో ఎప్పుడు కూడా కొలువై ఉంటాడని అతని త్యాగాన్ని కొనియాడినారు అదేవిధంగా జ్యోతిబాపూలే స్త్రీ విద్య కొరకు పాటుపడి మొదటి ఉపాధ్యాయురాలిగా తన భార్య సావిత్రిబాయి పూలేను ఈ సమాజానికి అందించి స్త్రీలకు విద్యతో పాటు అన్ని విధాల అభివృద్ధి కొరకు పాటుపడిన మహనీయుడు జ్యోతిబాపూలే అని తెలుపుతూ ఈనెల 11న నిర్వహించే మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరినారు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మారేపల్లి శ్రీనివాస్ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మట్టెల ప్రకాష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల తిరుపతి హనుమాన్ దేవాలయం కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్ ఉప్పు శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొల్లు బాబు సునీత జ్యోతిబాపూలే కమిటీ మాజీ అధ్యక్షులు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ సందేల వెంకన్న ఆలేటి రవీందర్ ఆకుల సదానందం రొం టాల సుమన్ బుర్ర కుమార్ ఎర్ర బొజ్జ నారాయణ చిలుక మారి శ్రీనివాస్ రామ్ సారయ్య బండారి శ్రీనివాస్ కొలిపాక సారయ్య అప్సర్ మొలుగూరి కొమరయ్య సాదుల రవీందర్ గోస్కుల మధుకర్ దాట్ల ప్రభాకర్ నడిగోటి రమేష్ కల్వల మల్లయ్య కామెర లక్ష్మణ్ రాజేష్ పోగు సమ్మయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# అనంతరం గ్రామంలో ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.

## పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం

## "సన్న బియ్యం పంపిణీ"





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 7

మహబూబాబాద్ జిల్లా శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతరం గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో గార్లపాటి శ్రీనివాస్ – మంగమ్మ ఇంట్లో లో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం గ్రామ రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ... ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం, ఎమ్మెల్యే, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు తమతో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి, మాజీ వార్డ్ కౌన్సిలర్ కోడి శ్రీను,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జిలుగుల భాస్కర్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నునావత్ రాజేష్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ టౌన్ ప్రెసిడెంట్ చంటి, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

## వేసవికాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో త్రాగునీరు సరఫరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి.

## రాజీవ్ యువ వికాస పథకం" దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ నమోదు వివరాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలి.



జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 7 మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.కురవి మండలం, రాజోలు గ్రామానికి చెందిన తాటిపాముల వర్ధయ్య తన భార్య ఉపాధి హామీ పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిందని ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని దరఖాస్తు చేసారు. గూడూరు మండలం, ఏపూరి గ్రామానికి చెందిన బానోతు చందు మండలంలో అక్రమంగా ఫంక్షన్ హాలు నిర్మించారని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు.తొర్రూరు మండలం కాకతీయ కాలనీకి చెందిన దాసరోజు వినోద తాను నిరుపేద కుటుంబానికి చెందిన వారిని అని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా తనకు ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేశారు.జిల్లాలోని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, రాజీవ్ యువ వికాసం పథకం లో ప్రాధాన్యత కల్పించాలని, గిరిజన జర్నలిస్టు పిల్లలకు ఈఎంఆర్ఎస్ పాఠశాలలో విద్య కల్పించాలని దరఖాస్తు చేశారు.ఈ సోమవారం రెవెన్యూ విభాగానికి చెందిన దరఖాస్తులు (37), డి ఆర్ డి ఏ (5), వ్యవసాయం, (3) బీసీ వెల్ఫే ర్ (2), పంచాయతీరాజ్ (4), ఇలా వివిధ విభాగాలకు చెంది చెందిన మొత్తం (75) దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డివిహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ జి.మరియన్న డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ దేశీ రామ్, మెప్మా పీడీ విజయ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, ఏడి మైనింగ్ వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి వీరన్న, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి,ఏడి రాజేశం, ఉపాధి కల్పన అధికారి రజిత, ఈడబ్ల్యూఐడిసి డిఈ అరుణ్ కుమార్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేటర్ ఈడి శ్రీనివాస్, ఎల్డిఎం మూర్తి, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,అన్ని మండలాల నుండి ఉప తహసిల్దార్ లు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన గోలి నరేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.07) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని రంగాపురం గ్రామ వాస్తవ్యులు తుమ్మల రాంరెడ్డి ఇటీవలే మరణించటం జరిగింది.వారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అరిపించి,వారి కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,సీనియర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు ప్రవీణ్ గౌడ్,పంజాల ఈశ్వర్ గౌడ్,తుమ్మల శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మీనారాయణ,తాళ్ల ప్రభాకర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్ (పప్పీ గౌడ్ ),రాంపల్లి కుమార్ మరియు వారి స్నేహితులు,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఏప్రిల్ 7 మెదక్ జిల్లా

చిన్నశంకరంపేట మండలంలోని కామారం రైల్వే గేట్ వద్ద సోమవారం రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందాడని కామారెడ్డి రైల్వే పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ హనుమండ్లు గౌడ్ తెలిపారు. మృతుడి వద్ద ఎలాంటి వివరాలు లభించలేదని, ఎవరైనా తెలిసిన వారు ఉంటే కామారెడ్డి రైల్వే స్టేషన్లో సంప్రదించాలని కోరారు.



## శ్రీ మల్లన్న స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రముఖులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.07)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుశాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన శ్రీ మల్లన్న స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో పోచారం మాజీ కౌన్సిలర్ బాలగౌని వెంకటేష్ గౌడ్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు కవాడి వామన్ రెడ్డి,గోదా గణేష్ యాదవ్,బాలకృష్ణ,నాయకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## బీబీనగర్ లో 5000కు పైగా ఉద్యోగ అవకాశాలతో భారీ జాబ్ మేళా

## యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## -అంబాటి తరుణ్ రెడ్డి బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.07)జనసముద్రం న్యూస్ బీబీనగర్:-యువతకు విజయవంతమైన కెరీర్ అవకాశాలు అందించేందుకు ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం నాడు బీబీనగర్లో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు.ఈ మేళాను బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ జాబ్ మేళాలో 50కిపైగా ప్రముఖ కంపెనీలు పాల్గొనబోతుండగా,5000కి పైగా ఉద్యోగ అవకాశాలు లభించను న్నాయి.ప్రత్యేకంగా,ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు స్పాట్ ఆఫర్ లెటర్లు అదే రోజు అందజేయబడతాయి.ఉపలభ్య విభాగాలు:ఐటీ,ఐటీఈఎస్,కోర్ రంగాలు, ఫార్మా, బ్యాంకింగ్, హాస్పిటాలిటీ,నర్సింగ్,రిటైల్,ఎఫ్ఎంసీజీ,మేనేజ్మెంట్,నైపుణ్యంతో కూడిన మరియు నైపుణ్యం లేని ఉద్యోగాలు.సోమవారం రోజున జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అంబటి తరుణ్ రెడ్డితో పాటు జిల్లా బీజేవైఎం నాయకులు పొట్ట నవీన్ కుమార్,దేవరుప్పల శ్రీధర్,బీబీనగర్ మండల ప్రధాన కార్యదర్శి కడెం పాండు,మాజీ వార్డ్ సభ్యుడు బరిగాల రవి,ఎస్టి మోర్చా నాయకులు బిచ్చా బాలు,గ్రామ అధ్యక్షులు విజయ్,శ్రీను,వెంకట్,మండల నాయకులు నర్సింహ,గణేష్,నరేష్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ జాబ్ మేళా నిర్వహించు స్థలం:లిటిల్ బర్డ్స్ హై స్కూల్ దగ్గర పోలీస్ క్వార్టర్స్.



## దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.07)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రంగపురం గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు తుమ్మల రామ్ రెడ్డి దశదినకర్మలో వారికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.



## మల్లన్న సేవలో బ్రహ్మన్న.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 7.శ్రీశైలంలో కొలువుదీరిన శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారిని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సతీ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రాత:కాలంలో పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి దంపతులకు వేద ఆశీర్వచనాలు ఇచ్చి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవస్థాన గోశాలలో సతీమణి శోభారాణితో కలసి జూలకంటి గోపూజలు నిర్వహించారు. గోవులకు పశుగ్రాసం అందించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాల మధ్యాహ్న భోజనం %-%విద్యార్థుల ఆరోగ్యానికి చక్కటి అడుగు

**మధ్యాహ్న భోజన పథకంలో వారానికి ఒకరోజు చిరుధాన్యాల ఆహారాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్**

**బీజేపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి**

కదిరి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 07:-రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో వారానికి కనీసం ఒకరోజు చిరుధాన్యాల ఆహారాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ,సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బీజేపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.విద్యార్థులతో కలిసి సుమారు 300 పోస్ట్‌కార్డులు రాయడం జరిగింది.ఈ పోస్ట్ కార్డులు ముఖ్యమంత్రి కి పంపబడి,చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియజేయడం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడింది.ఈ సందర్భంగా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు చిన్ననాటి నుంచే చిరుధాన్యాల ఆహారాన్ని అలవాటు చేసుకుంటే వారు ఆరోగ్యంగా ఉండగలరు. పండించే రైతులకు కూడా గిట్టుబాటు ధర లభిస్తుంది అని తెలిపారు.ఖర్చుపరంగా ఇది పెద్దగా భారంగా ఉండదని,ఆరోగ్యదృష్ట్యా ఈ చర్య ఎంతో అవసరమని చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు నాయక్,ఆంజనేయులు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పనులు నాణ్యంగా చేయండి.

### - పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్లాట్ ఫాం పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 07:-పనులు అత్యంత నాణ్యంగా చేపట్టాలని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఆర్టీసీ డిపో దగ్గర రూ.7 లక్షలతో మంజూరైన ప్లాట్ ఫాం పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,గత ఐదేళ్ల వైసిపి పాలనలో పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు.కూటమి ప్రభుత్వం లో పుట్టపర్తి మున్సిపాలిటీ త్రాగు నీటి పరిష్కారానికి 130 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని,త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అంతే కాకుండా చిత్రావతి సుందరీకరణ పనులు చేపట్టి అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్థామని అన్నారు. మున్సిపాలిటీకి అండర్ డ్రైనేజీ తీసుకొచ్చి పుట్టపర్తి లో పారిశుధ్య నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద,డీఈ నరసింహమూర్తి,టీడీపీ పట్టణ కన్వీనర్ రామాంజినేయులు , రూరల్ కన్వీనర్ విజయ్ కుమార్,పుల్లప్ప,సుధాకర్, సామకోటి ఆదినారాయణ, నాగరాజు,ఉమాపతి, కౌన్సిలర్ లక్ష్మీపతి,శ్రీనివాసులు,ప్రభాకర్,వెంకట రమణమ్మ, రామారావు,కృష్ణ ప్రసాద్, అంబులెన్స్ రమేష్, రాజా,తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపే దాకా మడమ తిప్పని పోరాటం.

### ఫ్యూచర్ సిటీలో కలపాలని కోరుతూ కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు.

మహేశ్వరం, ఏప్రిల్ 7, జనసముద్రం న్యూస్ :

మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపే దాకా అలుపెరగని పోరాటం చేస్తామని మహేశ్వరం మండలం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రం నుండి భారీ సంఖ్యలో వేలాది మంది ప్రజలతో బైక్ ర్యాలీతో కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరి కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపకుంటే మహేశ్వరం మండలం మరింత వెనుకబాటు తనానికి గురికాక తప్పదని ఆయన తెలిపారు. 32 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపే దాకా జేఏసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక్కడి ప్రాంతం నివాసి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని ఆయన కోరారు. మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలంటూ గత నెల అనేక పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తూ మంత్రులను, అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి వారికి రాతపూర్వకంగా వివరించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఫ్యూచర్ సిటీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి ముందుకు సాగడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్, ప్రధాన కార్యదర్శి వర్కల యాదగిరి గౌడ్, జేఏసీ నాయకులు కడారి జంగయ్య యాదవ్, కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, దత్తు నాయక్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, సుదర్శన్ యాదవ్, టి. యాదీష్, కంది రమేష్, బురమోని నరసింహ యాదవ్, సీతారాం నాయక్, ఇంద్రకంటి నరసింహ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు దోమ యాదగిరి రెడ్డి, జగన్ రెడ్డి, ఎడమ మోహన్ రెడ్డి,బంగారు గల్ల లాజర్, సుభాష్, పేయల మహేందర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి సహకరించండి

### రూ.4 కోట్ల 10లక్షల నిధులకు గ్రీన్ సిగ్నల్

### శ్రీశైలం ఐటిడిఏ పీవో తో ఎమ్మెల్యే జూలకంటి భేటీ.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 7.మాచర్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న చెంచు, ఎరుకల,యానాది, సంచారా, సుగాలి తదితర షెడ్యూల్ కులాల వారిని ఆదుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్ట్ పివో వెంకట శివ ప్రసాద్ ను సోమవారం కోరారు. శ్రీశైలంలోని సుండిపెంట ఐటీడీఏ ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులను కలసిన ఆయన.. నియోజకవర్గంలో గిరిజనుల ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం వారికి పక్కా గృహాలు, తాగునీరు, విద్యాలయాలు, హాస్పిటల్స్ వంటి నిర్మాణాలకు ఆర్థిక చేయూతనివ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలానే సంచార జీవితంలో ఉన్న కొంత మంది గిరిజనులకు రేషన్, ఆధార్ కార్డులు లేవని, ఐటీడీఏ ద్వారా స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేసి వారికి కార్డులు జారీ చేసి, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన సంక్షేమం కోసం కేంద్రం కేటాయించే నిధులలో సింహభాగం వెనుకబడ్డ మాచర్ల నియోజకవర్గం లోని గిరిజనులకు కేటాయించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే వినతులపై స్పందించిన పిఓ వెంకట శివ ప్రసాద్ సాధ్యమైనంతవరకు నిధులను కేటాయించి వెల్దుర్తి, మాచర్ల రూరల్ మండలం, దుర్గి, కారంపూడి, రెంటచింతల మండలాల్లోని గిరిజన సంక్షేమానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.పనులు ప్రారంభించండి.. వెంటనే నిధులు ఇస్తాం..! దశాబ్దాలుగా రెంటచింతల మండలంలో గిరిజనులకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాల అందుబాటు లేక, వసతి గృహంలోని తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి నేతృత్వంలో గిరిజన బాలుర సంక్షేమ పాఠశాల నూతన నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. 2025 ఏపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేకంగా కలసి, రెంటచింతలలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. నిధులు కేటాయించాలని ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీని ఆదేశించారు. ఈ క్రమంలో సోమవారం శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ను కలిసిన ఎమ్మెల్యే జులకంటి.. రెంటచింతల గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించిన నిధులను త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన పివో వెంకట శివప్రసాద్ గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం నాయక్ విడుదల చేసిన జీవో నెంబర్ 44 ప్రకారం కేటాయించిన నిధులు రూ. 4 కోట్ల 10 లక్షల 90 వేలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఐటీడీఏ డిఈ ఇంతియాజ్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అయ్యా..! కలెక్టర్ సారు..!! రెవెన్యూ వాళ్ళను నిద్ర లేపండి అయ్యా.

**భూ బకాసురుల నుండి మీరు కాపాడుకోవాల్సిన భూములను...!! మేము పోరాటాలు చేయాల్సి వస్తుంది అయ్యా..??**

**భూకబ్జాదారులపై వెంటనే సబ్ కలెక్టర్ తగు చర్యలు తీసుకోకపోతే..?? భూ పోరాటాలకు సిద్ధమవుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల సమితి చెప్పుకొచ్చారు.**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 7 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా .రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న సమస్యల గురించి సబ్ సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన తెలిపి వినత పత్రం ఏవో గారికి అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి పి మహేష్ .రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్. హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ ఓబులవారిపల్లి మండలంలో భూ కబ్జాలు ఎక్కువయి అడ్డు ఆపు లేకుండా ఎక్కడ పట్టిన రాత్రికి రాత్రి మిషన్లు పెట్టి ప్రభుత్వ భూములను చదును చేసుకుని ఫెన్సింగ్ తీయడం జరుగుతుందని అన్నారు.. కబ్జాదారులను రెవెన్యూ




యంత్రాంగం కంట్రోల్ చెయ్యాలి అనుకున్న కూడా రెవెన్యూ యంత్రాంగాన్ని లెక్క చేయకుండా కబ్జాదారులు సెలరేగిపోతున్నారని అన్నారుకబ్జాలకు గురి అయినటువంటి భూములు వివరములు బొమ్మ వారం రెవెన్యూ సర్వేనెంబర్ 44 లో ఉన్న ప్రభుత్వ భూమిని 15 సెంట్లు మంగళంపల్లి కి సంబంధించిన సుబ్బరాయుడు నాయుడు ఏకంగా ప్రజలు ప్రయాణించే బస్టాండును కబ్జా చేయడం జరిగినది రాళ్లచెరువు పల్లి పంచాయతీ చెరువుకు సంబంధించి పెద్ద ఒరంపాడు రెవెన్యూ సర్వేనెంబర్ 976 లో ఉన్న భూమిలో పెద్ద కాలువ ద్వారా చెరువులో వర్షపనీరు వస్తున్న కాలవను కాకర్ల పల్లె కు సంబంధించి చంగయ్య నాయుడు అనే వ్యక్తి ప్రభుత్వ భూమిని ఏడు ఎకరాలు కబ్జా చేసి సదరు భూములోకి రోడ్డు కోసం పెద్ద కాలువ పూడ్చి వారి భూమిలోకి రోడ్డు వేయడంతో వాళ్ల రాళ్లచెరువు పల్లి చెరువు కింద ఉన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు కొర్లకుంట పంచాయతీ కొర్లకుంట క్రాస్ బైపాస్ రోడ్డు పక్కన ముక్కు వారి పల్లి చెరువు తట్టు పరంబోకి సర్వే నెంబర్ 1086 భూములో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు నరసింహులు ఇండ్లు కట్టడం జరుగుతున్నది పెద్దవరంపాడు రెవెన్యూ సర్వే నెంబర్లు 2636 /1 నుండి 2637/2 వరకు 9 ఎకరాలు భూమిని రాజకీయ నాయకుడు రాజకీయ అండదండలతో రాత్రికి రాత్రి జెసిబి మిషన్లు పెట్టి సదులు చేస్తూ కబ్జా చేస్తున్నాడు పై తెలిపిన భూకబ్జాదారులపై వెంటనే రాజంపేట సబ్ కలెక్టర్ విచారణ జరిపి సదరు భూములను కబ్జా చేసిన భూకబ్జాదారులపై వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని భూములను రెవెన్యూ స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు జరగబోయే ఎనిమిదో విడత భూ పంపిణీ కార్యక్రమంలో పట్టాల మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేముతెలియజేసుకుంటున్నాం లేని పక్షాన రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలియజేసుకుంటున్నాం.. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు . డి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల నాగేశ్వరరావు. డి హెచ్ వై ఎస్ రైల్వే కోడూరు ఏరియా కార్యదర్శి మోడీ శివయ్య. సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, రమణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య ఆంధ్రప్రదేశే ముఖ్య లక్ష్యం

**ప్రజలకు మెరుగైన సేవలందించాలి**

**పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి....**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 7 :- రాష్ట్రంలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పుట్టపర్తి శాసనసభ్యురాలు శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తి మండలం ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే ఆ సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి విభాగం అయినా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర సంబంధిత సంస్థల ప్రాయోజకత్వంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.1950 సంవత్సరము నుండి ప్రతి ఏడాది నేటి రోజున ప్రజలకు ఆరోగ్యం పట్ల చైతన్యవంతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సంవత్సరం తల్లులు మరియు శిశువుల ఆరోగ్యమే ప్రధానమనే విషయాన్ని తెలియజేసే విధంగా ప్రాముఖ్యత కల్పించడం జరిగిందన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనకు గుర్తుగా అన్ని దేశాలలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మరి ముఖ్యంగా మాతృ మరణాలు శిశు మరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రతి గర్భిణీ స్త్రీని సక్రమంగా వైద్య పరీక్షలు అందించాలని గర్భిణీ స్త్రీలకు తల్లి మరియు బిడ్డకు సంబంధించిన ఆరోగ్యం పై అవగాహన అలాగే ప్రస్తుత ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ లక్షణాలు,ఆరోగ్య రక్షణలో భాగంగా వృద్ధులు,పసిపిల్లలు ఎండల తీవ్రత పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా ప్రజల ఆరోగ్యం పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలను ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సేవా తత్పరతను అలవర్చుకోవాలని అన్నారు. కోవిడ్ సమయంలో వైద్య సిబ్బంది చేసిన సేవలు ఎనలేనివని,ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. అనేక కష్టాలను ఎదుర్కొంటూ వృత్తినే దైవంగా భావించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మానవతా దృక్పథంతో కరోనా బారిన పడిన ఎంతోమంది రోగులకు వైద్య సేవలు అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్యం పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మారిన ఆహారపు అలవాట్లు, ఒత్తడితో రోగాల




బారిన పడకుండా ,బీపీ, షుగర్,గుండెపోటు బ్రెయిన్ స్ట్రోక్ క్యాన్సర్,క్షయ లాంటి జబ్బుల పై అవగాహన కల్పించి వ్యాధిగ్రస్తుల తో పాటు నవజాత శిశు మరణాలను తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు."ఆరోగ్యం లేని మనిషి జీవితం అంతా ఏమీ సాధించలేదని""మంచి ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని""ఆరోగ్యం పై నిర్లక్ష్యం పనికి రాదని మంచి ఆరోగ్యం తర్వాతే ఏదైనా అని"తదితర నినాదాలతో ర్యాలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బయలుదేరి గణేష్ సర్కిల్ వరకు కొనసాగింది.ఆ తర్వాత మానవ హారంగా ఏర్పడి ఆరోగ్య పరిరక్షణపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఫైరోజాబేగం,డి సి హెచ్ ఎస్ డా.తిపేంద్ర నాయక్,ఆర్ వి ఎస్ కే కోఆర్డినేటర్ డా.నివేదిత,మెడికల్ ఆఫీసర్ డా.జోష్న,డా.ముని చంద్రిక,సిడిపిఓ భారతి, జిల్లా టి. బి.అధికారి డా.తిప్పయ్య, హెల్త్ ఆఫీసర్ నగేష్,టౌన్ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి,అంబులెన్స్ రమేష్, ఉమాపతి,సుధాకర్, పలువురు కూటమి నాయకులు ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీరామనవమి పండుగ వేడుకలు వేడుకల్లో పాల్గొన్న ఎంపీ లావు





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 7, నర్సరావుపేట. జిల్లాకేంద్రమైన నరసరావుపేట పట్టణంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ శ్రీరామనవమివేడుకల్లోటీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొనడం జరిగింది. పండుగ సందర్భంగా స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన రాములవారి కళ్యాణోత్సవంలో పాల్గొనడం జరిగింది.

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోకి ప్రవేశాలు ప్రారంభం. ప్రిన్సిపల్.

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 7,
ప్రభుత్వ జూనియర్ కళాశాల,దుర్గి నందు ఇంటర్మీడియట్ మొదటి సవత్సరం లోకి ప్రవేశాలు ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ ఏడవ తేదీ నుండి మొదటి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు లో నిర్వహిస్తున్నాం.

ఈ సంవత్సరం కొత్తగా మొదటి సంవత్సరం విద్యార్థుల కొరకు ఎం బై పి సి గ్రూపు ను కూడా ప్రారంభిస్తున్నాము. కావున విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినది గా కోరడమైనది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ' డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్య మిత్ర ' పథకం కింద పభుత్వ జూనియర్ కళాశాల , దుర్గి విద్యార్థులకు పూర్తి ఉచితం గా పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ అందచేశారు.

## ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం జరిగే విధంగా చూస్తాం.జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 07:- ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 65,ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని
సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో కుటుంబ



కలహాలు భూ సమస్యలు,సైబర్ మోసాలు,ఉదోగం ఇప్పిస్తానని మోసాలు,ఆస్థి పంపకాలలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు,మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధరకు రాగులు కొనుగోలు జాయింట్ కలెక్టర్ : అభిషేక్ కుమార్



పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 07:- శ్రీ సత్య సాయి జిల్లా లో రబీ సీజన్ నందు రాగి పంటను సాగు చేసిన రైతులు వద్ద నుండి ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ ద్వారా కనీస మద్దతు ధర అనగా క్వింటాలకు రూ.4290/- (అక్షరాలా నాలుగు వేల రెండు వందల తొంభై రూపాయాలు) మద్దతు ధరను చెల్లించి రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడును.రైతు సేవా కేంద్రాల నందు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేయబడును.ఈ రబీ సీజన్లో రాగి పంటను ఈ క్రాప్ లో నమోదు చేసుకుని ప్రభుత్వానికి పంటను అమ్మదలుచుకున్నరైతులు గ్రామవ్యవసాయ సహాయకుడిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకొనవలెనని తెలియ చేయడమైనది.అంతే కాకుండా ప్రభుత్వం వారు పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతులకు గోనె సంచులు, లోడింగ్ చార్జీలు మరియు రవాణా చార్జీలు కూడా ప్రభుత్వమే భరిస్తుంది.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని తక్కువ ధరకు రాగి పంటను అమ్మి నష్టపోకుండా కనీస మద్దతు ధరను పొంద వలెనని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సోమవారం పై ప్రకటనలో తెలిపారు.

## మోదుగుల పాపిరెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ముప్పాళ్ళ



జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 7, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
మోదుగుల పాపిరెడ్డి ప్రముఖ న్యాయవాది, గొప్ప సోషలిస్టు, అన్నిటికీ మించి సమాజ హితాన్ని, అభ్యుదయాన్ని ఆకాంక్షించే ఉత్తమ మానవాత వాది, ఆయన జీవితకాలంలో కమ్యూనిస్టులు బలపడాలని ఆకాంక్షించిన వ్యక్తి అని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను విద్యార్థి దశలో ఉండగా తరచూ గుంటూరు నుండి తాడికొండ అడ్డరోడ్డు వరకు బస్సు లో కలిసి ప్రయాణం చేసే సందర్భంలో ఆయనకున్న సామాజిక అనుభవాలను ఒక కమ్యూనిస్టు కార్యకర్తగా నా పట్ల ప్రేమ, ఆదరణ చూపించేవారు. వారి భౌతికకాయన్ని తాను యూఎస్ఏలో ఉన్నందున సందర్శించి నివాళులర్పించే అవకాశం లేనందున వారి మృతికి నా ప్రగాఢ సంతాపాన్ని సిపిఐ రాష్ట్ర సమితి తరపున, నా తరపున తెలియజేస్తున్నాను.

వారి కుమారుడు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి కి మరియు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## అన్నమయ్య జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి



ముక్కా వారి పల్లె జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 07 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి రాయచోటి అన్నమయ్య జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విధులు నిర్వహిస్తున్న రమాదేవి రాయచోటి అంబేద్కర్ మహిళా గురుకుల పాఠశాల సమీపంలో ఎర్రగుంట్ల వద్ద రెండు కార్లు ఢీకొనడంతో కలెక్టర్ రేట్ కు వెళుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి ఈ రోడ్డు ప్రమాదంలో మరో నలుగురికిస్వల్ప గాయాలుకాగా ఆసుపత్రికి తరలించారు.

## విధులకు సక్రమంగా హాజరుకాని ముగ్గురు సచివాలయం సిబ్బందికి మేమో లు జారీ చేయాలని ఎమ్మెల్యే ఆదేశం

- సచివాలయాన్ని విజట్ చేసిన ఎమ్మెల్యే
- బాధ్యతాయుతంగా ప్రజలకు సేవ చేయండి
- సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి






పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 07:- పుట్టపర్తిలో ప్రభుత్వ గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలు దాటినా సచివాలయానికి తాళం వేసి వుండడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద కు ఫోన్ చేసి ఆ సచివాలయం వద్దకు రప్పించుకున్నారు.ప్రభుత్వ విధులకుహాజరుకాని ముగ్గురు గ్రామ సచివాలయం ఉద్యోగులకు చార్జ్ మెమో ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ పని దినాల్లో సక్రమంగా విధులకు హాజరై ప్రజలకు నిశ్వార్ధంగా నిజాయితీగా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని కోరారు.

గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను హాజరపట్టీలో పరిశీలించారు.విధులకు హాజరైన వారికి హాజరు వేశారు.విధులు హాజరు కాని వారికి ఛార్జ్ మెమో ఇవ్వాలని కమిషనర్ కు ఆదేశాలిస్తూ హాజరు పట్టిలో వారికి లీవ్ అని వ్రాశారు.భవిష్యత్తులో విధులకు సక్రమంగా హాజరుకానిఉద్యోగులపై కఠినచర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తో పాటు కన్వీనర్ రామాంజనేయులు, ఉమాపతి,మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, అంబులెన్స్ రమేష్,గుట్లపల్లి గంగాద్రి,మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద,ఏఈ స్వాతి, తదితర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## గిరిజనుల అభ్యున్నతికి సహకరించండి..!

- రూ.4 కోట్ల 10లక్షల నిధులకు గ్రీన్ సిగ్నెల్..!
- శ్రీశైలం ఐటిడిఏ పీవో తో ఎమ్మెల్యే జూలకంటి భేటీ..!





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 7, మాచర్ల , వెల్దుర్తి. మాచర్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న చెంచు, ఎరుకల,యానాది, సంచారా, సుగాలి తదితర షెడ్యూల్ కులాల వారిని ఆదుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్ట్ పివో వెంకట శివ ప్రసాద్ ను సోమవారం కోరారు. శ్రీశైలంలోని సున్నిపెంట ఐటీడీఏ ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులను కలిసిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి.. నియోజకవర్గంలో గిరిజనులఎదుర్కొంటున్నసమస్యలను విన్నవించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం వారికి పక్కా గృహాలు, తాగునీరు, విద్యాలయాలు, హాస్పిటల్స్ వంటి నిర్మాణాలకు ఆర్థిక చేయూతనివ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలానే సంచార జీవితంలో ఉన్న కొంత మంది గిరిజనులకు రేషన్, ఆధార్ కార్డులు లేవని, ఐటీడీఏ ద్వారా స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేసి వారికి కార్డులు జారీ చేసి, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన సంక్షేమం కోసం కేంద్రం కేటాయించే నిధులలో సింహభాగం వెనుకబడ్డ మాచర్ల నియోజకవర్గం లోని గిరిజనులకు కేటాయించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే వినతులపై స్పందించిన పిఓ వెంకట శివ ప్రసాద్ సాధ్యమైనంతవరకు నిధులను కేటాయించి వెల్దుర్తి, మాచర్ల రూరల్ మండలం, దుర్గి, కారంపూడి, రెంటచింతల మండలాల్లోని గిరిజన సంక్షేమానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

**పనులు ప్రారంభించండి.. వెంటనే నిధులు ఇస్తాం..!**

దశాబ్దాలుగా రెంటచింతల మండలంలో గిరిజనులకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాల అందుబాటు లేక, వసతి గృహంలోని తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి నేతృత్వంలో గిరిజన బాలుర సంక్షేమ పాఠశాల నూతన నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. 2025 ఏపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేకంగా కలసి, రెంటచింతలలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. నిధులు కేటాయించాలని ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీని ఆదేశించారు. ఈ క్రమంలో సోమవారం శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ను కలిసిన ఎమ్మెల్యే జులకంటి.. రెంటచింతల గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించిన నిధులను త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన పివో వెంకట శివప్రసాద్ గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం నాయక్ విడుదల చేసిన జీవో నెంబర్ 44 ప్రకారం కేటాయించిన నిధులు రూ. 4 కోట్ల 10 లక్షల 90 వేలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఐటీడీఏ డిఈ ఇంతియాజ్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## జొన్నపాడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన రావి..





జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.07.

రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావులి జొన్నపాడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన రావి...

రాష్ట్ర అభివృద్ధి... ప్రజల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు.

నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలో రూ.43 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సోమవారం ఉదయం పార్టీ నేత వెనిగండ్ల రామకృష్ణ మరియు పార్టీ నాయకులతో కలిసి రావి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అభివృద్ధికి దూరమైన గ్రామాల్లో కోట్లాది రూపాయలతో రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులు జరిగాయన్నారు. ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల వ్యవధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు రావి తెలిపారు. గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల అస్తవ్యస్తమైన రాష్ట్రంలోని వ్యవస్థలను గాడిలో పెట్టిన సీఎం చంద్రబాబు, అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని
ఈ సందర్భంగా రావి కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ పట్టణ అధ్యక్షుడు దిట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, యార్లగడ్డ రవి, చాట్రగడ్డ రవి , సింగరాల రాధాకృష్ణ, యేసుపాదం, ప్రదీప్, నంబూరి రాకేష్, మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గూడపాటి వెంకటేశ్వరరావు, మలిరెడ్డి నాగభూషణం రెడ్డి, సరిపల్లి ఉమామహేశ్వర రెడ్డి, భరద్వాజ్, దేశమాల శేఖర్, వన్నెం సరళ,బాబి, రాఘవరెడ్డి, అంజిరెడ్డి, విజయ్, దావీదు, వరప్రసాద్, నాగేశ్వరరావు, ఎంపీడీవో మల్లీశ్వరి, వీఆర్వో శేఖర్, పంచాయతీ సెక్రటరీ సందీప్ , వివో ఆర్డీవో భాష, ఏఈ సూరిబాబు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల అంతర్జాతీయ వర్క్ షాప్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో



జనసముద్రంన్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 7 ది.7/4/25 న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో రెండు రోజుల అంతర్జాతీయ వర్క్ షాప్ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి శ్రీనివాసరావు తెలియజేయడం జరిగింది. దీనిలో మొదటి రోజు వర్క్ షాప్ లో భాగంగా ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి శ్రీనివాసరావు మరియు అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. మొదటి విభాగంలో ఆన్లైన్లో డాక్టర్ హీరో ఓమ్ హేమ అమెరికా నుండి దంత క్షయం, దాని నివారణ చర్యలు గురించి వివరంగా మాట్లాడారు.డా ఏ. నారాయణరావు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో, ఎలాంటి ఆహారం తీసుకో కూడదో, ఏ ఆహారంలో ఎంత శాతం కొవ్వు పదార్థం ఉందో వివరంగా చెప్పడం జరిగింది. వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ సయ్యద్ మీర్ హాసీం మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేయడం జరిగింది. కళాశాల స్థలదాత నందిగం వివేకానంద చౌదరి కుమారుడు నందిగం రాఘవ చౌదరి ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి క్రమశిక్షణ కలిగిన జీవనశైలి ఉండాలని, సదస్సులో ఉన్న వారందరితో ముచ్చటించారు. వారు వ్రాసిన పుస్తకం అవార్డును సంతరించుకుంది. ఆ పుస్తకాన్ని కళాశాలకు జ్ఞాపికంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇవ్వడం జరిగింది. డా. డి తులసిప్రియ ఆరోగ్య పరమైన సవాళ్లు గురించి చెబుతూ మంచి సూచనలు ,సలహాలు ఇవ్వడమే కాక విద్యార్థులతో చిన్నచిన్న యాక్టివిటీస్ చేయించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. డాక్టర్ నవీన్ చంద్ర విజయవాడ ఎముకల నిపుణులు మాట్లాడుతూ ఎముకలు గట్టిగా ఉండాలంటే క్యాల్షియం మరియు డి విటమిన్ ఎక్కువగా అవసరం అవుతుందని వయసు మీద పడేసరికి ఎక్కువగా ఈ సమస్యలతో ప్రజలు బాధపడుతూ ఉంటారని వాటికి తగిన నివారణ ఎలాంటిదో వారి మాటల్లో వివరించడం జరిగింది.

కో కన్వీనర్ డా.బి సరస్వతి వందన సమర్పణతో ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మరియు మోడీ ఆర్థిక దుష్ట పాలనపై మరియు మతోన్మాద విధానాలు విడనాడాలి

### ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై సమరసిల పోరాటాలకు సిద్ధం కండి : సిపిఐ నాయకులు పిలుపు

జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 7,
రొంపిచర్ల, పల్నాడు జిల్లా.

దేశవ్యాప్తం గాసిపిఐ ఆధ్వర్యంలో సోమవారం 16 వరోజు పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం లో ప్రచార ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అదేవిధంగా కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ రాయితీలు కల్పిస్తూ సామాన్య సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుభారాలు మోపుతూ విద్య, వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర






ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యావన్మంది ప్రజలు, రైతులు, కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకుల పైన పోరాటం నిర్వహించాలని వారు అన్నారు .

ఈ కార్యక్రమంలో సిపిఐ నరసరావుపేట పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ ,సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, మధు, పి హుస్సేన్, మన్యం ఆంజనేయులు, మోహన్చిన్న, సైదా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న టైలర్స్.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ద్వారకాతిరుమల

ఇటీవల గుండెపోటుతో బాధపడుతున్న ద్వారకాతిరుమల మండలం తిరుమల పాలెం గ్రామానికి చెందిన షేక్ పెం టు సాహెబ్ టైలర్ ని ఆంధ్రప్రదేశ్ టైలర్స్ రచ్చబండ గ్రూప్ ఏలూరు జిల్లా టైలర్స్ మరియు ద్వారకాతిరుమలరచ్చబండ గ్రూప్ ద్వారా వచ్చిన అమౌంట్ 15000 రూపాయలునీ ద్వారకాతిరుమల వసంత నగర్ కాలనీలోవారి ఇంటివద్దకు వెళ్లి అందజేశారు .అనంతరం సాటి టైలర్ కు ధైర్యం తెలిపారు, ఏ టైలర్స్ కి ఆపద వచ్చిన మే మున్నా అంటూ ముందుకు వచ్చే టైలర్స్ రచ్చబండ గ్రూప్ అని సీనియర్ టైలర్ నేలటూరుసత్యనారాయణ తెలిపారు

ఈ కార్యక్రమానికి టైలర్స్ రచ్చబండ గ్రూప్ మెయిన్ అడ్మిన్ దొడ్డి నాగేశ్వరావు , నేలటూరి సత్యనారాయణ సయ్యద్ సలీం జంగం లక్ష్మణరావుగుడివాడ అంజలీదేవి వర్ధి నీఢిరంగనాగలక్ష్మి షిబా టైలర్ దుర్గ,ఎండపల్లి శ్రీనివాసరావు పాల్గొని, పెంటూ సాహెబ్ సాటిటైలర్ కి సహాయం అందించడం జరిగింది. ద్వారకాతిరుమల గ్రామ ప్రజలు కుట్టు మిషన్ రచ్చబండ యూనియన్ సభ్యులు సాటి టైలర్ ఆపదలో ఆదుకున్నందుకు అభినందించారు.

# ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో నామవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు





జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 7
07-04-2025 వ తేదీన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం నామవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా భూక్యా నాగరాజు, అను వ్యక్తి కి సంబంధించిన ఒక ప్లాస్టిక్ డ్రమ్ము లలో ఉన్న (100) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి,అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది!

అలాగే టి.నర్సాపురం మండలం , కొత్తగూడెం గ్రామం లో పాత నాటు సారాయి కేసులలో నిందితులుగా ఉన్న బి.దుర్గా రావు , బంధాల మరియా దాసు లను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ టి.నర్సాపురం మరియు కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామము కు చెందిన మిడతా నాగ దుర్గా ప్రసాద్ ను కామవరపుకోట తహసిల్దార్ వారి ఎదుట 129 బంస్ చట్టం ప్రకారము హాజరు పరచి బైండ్ ఓవర్ చేయడమైనది!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# ప్రకృతి వ్యవసాయంలో నవధాన్య కిట్స్ తయారు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7
లక్కిరెడ్డిపల్లి మండలం లక్కీరెడ్డిపల్లి గ్రామం ఆర్ ఎస్ కె లో నవధాన్య విత్తనాల కిట్లు తయారు చేయడం జరిగింది

మొత్తం కిట్స్:-400,కిట్ ధర:-1000,ఒక్క కిట్ :- 12.50 కేజీ,రకాలు నవధాన్యలు:-30,ఈ కిట్టు వల్ల లాభం నేల సారవంతం పెరుగుతుంది అలాగే నేలలో తే మశాతం పట్టి ఉంచే గుణం అనేది పెరుగుతుంది 365 రోజులు భూమిని కప్పి ఉంచవచ్చు నేలలోపోషకాలు సూక్ష్మ పోషకాలు నేలకు అందించవచ్చు

ముఖ్యంగా మామీడి తోటల్లో పూత నిలబడడం లేదు




మామిడి తోటల్లో నవధాన్య విత్తనాలు చల్లడం వలన పూత పిందెలు నిలబడే దానికి నమస్కారం ఉంటుంది కాబట్టి నేల ఆరోగ్యంగా ఉండాలి అంటే ఈ నవధాన్య సాగు అనేది రైతులకు చాలా మంచిది కాబట్టి ప్రతి రైతు నవోదయ సాగు చేయాలన మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఏ డి ఏ జయరాన్ని ఏవోరమేష్ బాబురావు వీఐఏ సాయి రైతులకు ప్రకృతి వ్యవసాయ నవధాన్య కిడ్స్ రైతులకు పంపిణీ చేయడం జరిగింది

మండలానికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ సరస్వతి మండల యూనిట్ ఇంచార్జ్ గంగిరెడ్డి ఎం చంద్రమోహన్ రెడ్డి షాహీర్ బాషా నాగమణి లక్ష్మీదేవి ఐ సి ర్ పి లు రైతులు హాజరు కావడం జరిగింది

# నేడు భారీ తగ్గింపు ధరతో కుట్టుమిషన్లు

ముక్కా వారి పల్లె జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 07 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ పక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం నందు భారీ తగ్గింపు ధరతో మహిళలకు టైలరింగ్ కుట్టుమిషన్లను నేడు 08-04-2025 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అందుబాటులో కలవని

మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ , జీవనజ్యోతి ఆనంద నిలయం జాతీయ గౌరవ అధ్యక్షులు ఏ .అరుణారెడ్డి, సమాచారం మేరకు మహిళల




అభివృద్ధి కొరకు మహిళలకు సబ్సిడీ రూపంలో అందుబాటులో కలవని జీవనజ్యోతి ఆనంద నిలయం టైలరింగ్ ఇన్స్ట్రక్టర్ హేమలత, మహిళా సమాచార సభ్యులు సిద్ధమ్మ జీవనజ్యోతి ఆనంద

## ఆఫర్స్ తో కుట్టు మిషన్లు






నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య ప్రత్యేక మీడియా సమావేశంలో తెలిపారు.

సంప్రదించవలసినమొబైల్నెంబర్9703105755, 7386101853,8501005384,8688069374

# దుర్గి కళాశాల లో ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 7, దుర్గి.



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ మొదటి సవత్సరం లోకి ప్రవేశాలు ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ ఏడవ తేదీ నుండి మొదటి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు లో నిర్వహిస్తున్నాం. ఈ సంవత్సరం కొత్తగా మొదటి సంవత్సరం విద్యార్థుల కొరకు ఎం.బై.పీ.సీ గ్రూపు ను కూడా ప్రారంభిస్తున్నాము. కావున విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినది గా కోరడమైనది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ' డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్య మిత్ర ' పథకం కింద పభుత్వ జూనియర్ కళాశాల , దుర్గి విద్యార్థులకు పూర్తి ఉచితం గా పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ అందజేసినట్లు దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కుల,రక్షణా,చట్టం పై అవగాహన కలిగి ఉండాలి..

**- వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ**

**-ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ**

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 07
పల్నాడు జిల్లా, నరసరావుపేట :

ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశం నరసరావుపేట పట్టణ ఎల్.బి. కూరగాయల మార్కెట్ వద్ద గల పిల్లి నాగన్న సత్రం ఫంక్షన్ హాల్ నందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

సంస్థలో చేరిన ప్రతి సభ్యున్ని వినియోగదారుల హక్కులకై పోరాడే యోధులుగా తయారు చేస్తామని, ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాంపై పూర్తి అవగాహన కలిగి ప్రజలకు అవగాహనకలిగించాలని,నష్టపోయినావినియోగదార



ులకు న్యాయ పరంగా రక్షణ పొందెందుకు సహాయ సహకారాలు సంస్థ ద్వారా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నుకోబడిన సభ్యులకు నియామక పత్రాలు, సంస్థ ఐ.డి. కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు కట్టెపొగు కిరణ్ కుమార్ ను రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గాను, నాగెండ్ల వెంకటేశ్వర్లును రాష్ట్ర ఉపాధ్యక్షులు గాను, బెల్లంకొండ నాగసాయి ప్రసాద్ ను రాష్ట్ర కోశాధికారి గాను, పొన్నెకంటి శ్రీనివాసాచారిని రాష్ట్రగౌరవసలహాదారునిగా,రెబ్బా ఆదినారాయణను రాష్ట్ర ఉప కార్యదర్శిగా నియామకా పత్రాలు మరియు ఐ.డి. కార్డులు అందజేశారు. వీరితో పాటు పల్నాడు జిల్లా నందు,ఓబులపురం రమాదేవిని జిల్లా మహిళా అధ్యక్షురాలుగా, షైక్ షాముల్లా ను జిల్లా ఉప కార్యదర్శిగా, తుమ్మలపల్లి యోగయ్యను ఇ.సి. మెంబర్ గా, రమావత్ వెంకటేశ్వర్లు నాయక్ ను ఇ.సి. మెంబర్ గా నియామకా పత్రాలు మరియు ఐ.డి. కార్డులు అందజేశారు. వీరితో పాటు జిల్లా నలుమూలల నుండి వచ్చిన సభ్యులు పాల్గొని వారివారి ప్రాంతాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ దృష్టికి తీసువచ్చారు. వారు తెలిపిన సమస్యలను సంస్థ అధ్యక్షులు త్వరలో సంబంధిత అధికారులను దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

# దొనకొండ మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమం 8-04-2025మంగళవారం ఉదయం 10 గంటలనుండి 1:00 వరకుఈ కార్యక్రమం శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిఆధ్వర్యంలో దొనకొండ తాసిల్దార్ వారి కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించబడును కనుక దొనకొండ మండలంలోని ప్రజలు మీయొక్క భూ సమస్యలు మరియు ఇతర సమస్యలు ఏవైనా ఉంటేసదరు కార్యాలయం నందు అర్జీలుదాఖలు పరచవలసిందిగా తెలియజేయడమైనది

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం పండుగ వేడుకలు

## ఆలయ ధర్మకర్త నారాయణస్వామి,గ్రామ సర్పంచ్ సరోజమ్మ

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7 ( ప్యాపిలి)
మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్యాపిలి మండలం చంద్ర పల్లి గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయదర్మకర్త బైసాని నారాయణ స్వామి,గ్రామసర్పంచ్వై.సరోజమ్మ, పూజారి.వరప్రసాదర రావు ఆధ్వర్యంలో గ్రామపెద్దలు శ్రీరామనవమి పట్టాభి షేకం గ్రామ ప్రజలు సమక్షంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగింది. ప్రతి సంవత్సరం గ్రామంలో జరిగే ఆటల పోటీలు గ్రామ ప్రజల సహకారంతో దాతల సహకారంతో కబడ్డీ,పరుగు పందెం, పిల్లలకి కుర్చీలాటలు, మోటారు వాహనాల పోటీలు ప్రతి సంవత్సరం జరుపుకున్నారు.ఆటల పోటీల్లో




గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది.ఈ పర్వదినాన్ని గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

# శ్రీశైలం మల్లన్న సేవలో మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మన్న..!

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 7, వెల్దుర్తి, మాచర్ల .

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో కొలువుదీరిన శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారిని మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రాత:కాలంలో పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి దంపతులకు వేద ఆశీర్వచనాలు ఇచ్చి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవస్థాన గోశాలలో తన సతీమణి శోభారాణి తో కలసి బ్రహ్మానందరెడ్డి గోపూజలు నిర్వహించారు. గోవులకు పశుగ్రాసం అందించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భూ అక్రమణ కేసులో పలువురికి జైలు శిక్ష

జనసముద్రం న్యూస్ భీమారం ఏప్రిల్ 7:

భీమారం మండలంలోని మద్దికల్ శివారు లో దహగామ ఉమామహేశ్వరరావుకు చెందిన భూమిలో అక్రమంగా చొరబడి, చంపుతామని బెదిరించి న ,మద్దికల్ గ్రామానికి చెందిన చిలకని కనకయ్య, చిలకని మాదయ్య, బంధం శ్రీనివాస్, లకు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష విధిస్తూ చెన్నూర్ ప్రధమ శ్రేణి న్యాయమూర్తి పార్వతపు రవి తీర్పు వెల్లడించినట్టు భీమారం ఎస్సై కే శ్వేత తెలిపారు, ఎస్సై కె శ్వేత మాట్లాడుతూ 16-6-2018 తేదీనాడు దహగామ ఉమామహేశ్వరరావుకు చెందిన భూమి సర్వే నెంబర్ 708,712, లో భూమిని ట్రాక్టర్ తో దున్నుతుండగా, మద్దికల్ గ్రామానికి చెందిన చిలకని కనకయ్య, చిలకాని మాదయ్య, బంధం శ్రీనివాస్, ట్రాక్టర్ ను అడ్డగించి పనులు ఆపకపోతే చంపుతామని బెదిరించారని, దహగామ ఉమామహేశ్వరరావు భీమారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి భీమారం ఎస్సై లకావత్ మంగీలాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని ఈ కేసులో పదిమంది సాక్షులను కోర్టులో, కోర్టు పోలీస్ అధికారి డి రాజ్ కుమార్ ప్రవేశపెట్టగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్ సాక్షులను విచారించి నేరం రుజువు చేశారని తెలిపారు

# మాచర్ల పురపాలక సంఘం వారి గొప్ప సదవకాశం



మాచర్ల, ఏప్రిల్ 7, జనసముద్రంన్యూస్.

మాచర్ల పట్టణంలో 2025-26 సంవత్సరంనకు సంబంధించిన ఆస్తిపన్ను 30/4/2025 లోపు ఒకేసారి ఏకమొత్తముగా చెల్లించిన యెడల 5% రిబేటు వచ్చునని పురపాలక అధికారులు తెలిపారు. కావున అందరూ వినియోగించి కోవలసినదిగా కోరటమైనది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.